తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# ఫర్నీచర్ తయారీ కేంద్రం దగ్ధం..



## ఇరవై లక్షల దాకా నష్టం

వి.కోట, నవంబర్ 30 ప్రభాతవార్త
వి.కోట పట్టణంలో ఫర్నీచర్ (సోఫాలు) తయారుచేసే కేంద్రం దగ్ధం కావడంతో ఇరవై లక్షల దాకా నష్టం వాటిల్లింది. గురువారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలో సామగ్రి మొత్తం కాలిపోయింది. వి.కోట పట్టణ సమీపంలో ఓ కోళ్ల ఫామ్ ఉండేది. అయితే కోళ్లఫామ్ నిలిపేయడంతో కొత్తూరుకు చెందిన సయ్యద్ ఆ ప్రాంతంలో ఫర్నీచర్ తయారీ కేంద్రం నిర్వహించేవాడు. అయితే గురువారం ఉదయం ఒక్కసారిగా ఈ కేంద్రం మంటల్లో కాలిపోయింది. విషయం తెలుసుకున్న అటవీ,విద్యుత్, పోలీసు, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలికి చేరుకుని స్థానికుల సాయంతో మంటలు ఆర్పేయత్నాలు చేసినా ఫలితం లేకపోయింది. దాదాపు ఇరవై లక్షల మేర నష్టం కలిగినట్లు బాధితుడు వాపోయాడు. కాగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తోనే ప్రమాదం జరిగిఉంటుందని స్థానికులు భావిస్తున్నారు.

# చంద్రబాబుకు ఘనస్వాగతం



టీడీపీ శ్రేణులకు అభివాదం చేస్తున్న చంద్రబాబునాయుడు

రేణిగుంట, నవంబరు 30 ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రతిపక్ష నేత, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు రేణిగుంట విమానాశ్రయంలో గురువారం ఘన స్వాగతం లభించింది. టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విమానాశ్రయం చేరుకుని చంద్రబాబుకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో టీడీపీ సీనియర్ నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు రామ్‌గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ నేత రెడ్డి వారి గురవారెడ్డి, టీడీపీ యువజన నాయకులు శ్రీధర్‌వర్మ, టీడీపీ నేతలు శంకర్‌యాదవ్, దొమ్మలపాటి రమేష్, హేమలత, పులివర్తి నాని, సుగుణమ్మ, బత్యాల చెంగల్రాయుడు, మురళీమోహన్, రేణిగుంట మండల టీడీపీ నేతలు మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, మాజీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంరెడ్డి, చిన్నారెడ్డి, రేణిగుంట పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, స్థానిక పార్టీ నేతలు అడ్వకేట్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, కొరియర్ రవి, కన్నన్‌రెడ్డి, మునస్వామినాయుడు, డి.పుష్పనాథం, తదితర టీడీపీ నేతలతో పాటు జనసేన జిల్లా నేత హరిప్రసాద్, శ్రీకాళహస్తి జనసేన ఇన్‌చార్జి నగరం వినుత, పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అనంతరం చంద్రబాబునాయుడు పార్టీ నేతలకు కార్యకర్తలకు అభిమానులకు జనసేన పార్టీ శ్రేణులకు అభివాదం చేసుకుంటూ తిరుపతి బయలుదేరి వెళ్లారు.

శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలంలో

# పొంగిన వాగులు, వంకలు

## నీటితో నిండిన లోతట్టు ప్రాంతాలు -అంగన్‌వాడీ కేంద్రంలోకి నీళ్ళు
## వర్షంతో ప్రజలకు, వ్యాపారులకు తప్పని ఇబ్బందులు





శ్రీకాళహస్తి పట్టణంలో వర్షంలోనే వ్యాపారస్తుల అవస్థలు, రెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో వర్షపునీరు



పెద్దకన్నలి గ్రామ వీధుల్లో నిలచిన వర్షపునీరు

శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త
గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో సహా పలుదళిత, గిరిజనవాడలు నీటితో నిండిపోయాయి. ఎక్కడ చూసినా రోడ్లపై నీటిప్రవాహం కన పడుతూ పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. నవంబర్ నెల సాధారణ వర్షపాతం తొట్టంబేడు మండలంలో 330.4 ఉండగా గురువారం మండలంలో 49.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇక శ్రీకాళహస్తి మండలంలో సాధారణ వర్షపాతం 330.3మి.మీ ఉండగా గురువారం 48.4 మి.మీ వర్షపాతం నమోదైంది. రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు గ్రామాల్లో ప్రజల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఓవైపు లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లు నీటిలో మునిగిపోవడంతో పాటు రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఇక మండలంలోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామంలో రోడ్డు పైనే నీటిప్రవాహం రావడంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లలోకి నీరు చేరడంతో వారు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. బుధవారం బోనుపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న ఏరు పొంగి ప్రవహించడంతో బోనుపల్లి, కంచనపల్లి, అంజూరు, శ్రీకృష్ణాపురం గ్రామాలకు రాక పోకలు స్తంభించాయి. గురువారం వర్షం ప్రభావం తగ్గుముఖం పట్ట డంతో ప్రజలు హమయ్యా అంటూ ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికే అన్నదాతలు వేసిన వరినాట్లకు తెల్లతెగుళ్ళు సోకడంతో తీవ్రంగా నష్టపోయారు. ఇక పలు గ్రామాల్లో అన్నదాతలు వేసిన వరినార్లు, పైర్లు నీటితో నిండిపోయాయి. ఇక దళితవాడల్లో రోడ్లు బురద మయంగా మారడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. తొట్టంబేడు మండలంలోని పెద్దకన్నలిలో వీధుల్లో వర్షపునీరు నిలచి ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఇక శ్రీకాళహస్తి మండలంలోని రెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలోకి వర్షపునీరు రావడంతో ఇబ్బందులకు గురయ్యారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న వస్తువులు, పుస్తకాలు అన్ని తడిసిముద్దయ్యాయి. అయితే తగ్గినట్లు తగ్గిన వర్షం తిరిగి గురువారం రాత్రి నుంచి ప్రారంభం అయ్యింది.

# స్వర్ణరథంపై విహరించిన గణనాధుడు



కాణిపాకం, నవంబర్ 30 ప్రభాతవార్త:
కాణిపాకం వరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో గురువారం రాత్రి అలంకార భూషితుడైన సిద్ది బుద్ది సమేతుడైన గణనాధుడు స్వర్ణరథంపై ఆలయ మాడా వీధుల్లో విహరిస్తూ భక్తులను దర్శనమిచ్చారు. ప్రతి నెలా పౌర్ణమి అనంతరం సంకట హర చతుర్ధి రోజున స్వామివారికి స్వర్ణరథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు ఆలయంలో స్వామివారికి ఉదయం, సాయంత్రం వేళల్లో సంకటహర చతుర్ధి వ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే రాత్రి స్వామివారికి స్వర్ణ రథోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిద్ది, బుద్ది సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి సర్వాంగ సుందర oగా అలంకరించి వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం మిరమిట్లు గొలుపుతున ్న స్వర్ణరథంపై వుంచి మరోమారు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గణేష్ నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ మాడా వీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, విగ్నేష్, అర్చకులు, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

స్వర్ణరథంపై ఊరేగుతున్న గణనాధుడు

# పోర్టల్‌పై ప్రజలకు అవగాహన

## 600 మొబైల్ ఫోన్లు స్వాధీనం : ఎస్పీ పరమేశ్వరరెడ్డి వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి పరమేశ్వర రెడ్డి

తిరుపతి క్రైం , నవంబర్ 30, ప్రభాతవార్త
తిరుపతి జిల్లాలోని సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ హంట్, పోర్టల్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి చెప్పారు. ఆయన తన కార్యాలయాంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లండించారు.మొబైల్ పోయిన వెంటనే పోర్టల్ నందు ఫిర్యాదు చేస్తే సెల్ ఫోన్ లో ఉన్న సమాచారం దుర్వినియోగం కాకుండా బ్లాక్ అవుతోంది. అలాగే పోగొట్టుకున్న ఫోన్ ను తిరిగి త్వరితగతిన రికవరీ చేయడం జరుగోతందన్నారు. మొబైల్ హంట్ వాటాప్స్ 9490617873 కు ఫోన్ ఫిర్యాదు చేయవచ్చున్నారు. జిల్లా వ్యాప్తంగా పోగొట్టుకున్న 600 మెబల్‌ఫోన్లు, వాటి విలువ, 1,80,00,000 ఉంటుందన్నారు. తిరుపతి తిరుమల సందర్శనకు నిత్యం వేలాది మంది యాత్రికులు వచ్చి వెళ్లుతుంటారని చెప్పారు. సిసి కెమెరాల ద్వార పర్యేవేక్షిస్తు విసిబల్ పోలిసింగ్ ను పెంచి అనుమానితులపై గట్టి నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం వలన చేయడం నిందితులను పట్టకొవడం వారి ద్వార రికవరీలు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సెల్ ఫోన్లు రికవరీలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ ఇన్‌సెపెక్టర్ రామచంద్రారెడ్డి అభినిందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటారావు, విమల కుమారి, సిఐ. రామచంద్రారెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# టెంపోను ఢీకొన్న ద్విచక్రవాహనం

## ఇద్దరికీ తీవ్రగాయాలు



ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వెంకటేష్,తేజ

గంగవరం, నవంబరు 30, ప్రభాతవార్త :
ఓ ద్విచక్రవాహనం టెంపోను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి కథనం మేరకు వివరాలిలా. .పత్తికొండ పంచాయతీ జేఆర్ కొత్తపల్లెకు చెందిన వెంకటేష్(43),కీలపల్లె పంచాయతీ సరమట్లపల్లెకు చెందినతేజ(32) అనే వ్యక్తులు ఇద్దరు పూటుగా మద్యం సేవించి తమ ద్విచక్రవాహనంలో కర్ణాటక వైపు నుండి పలమనేరు వైపు వస్తుండగా చెన్నై నుండి బెంగళూరు వైపు వెళ్తున్న టెంపోను బెంగళూరు,చెన్నై జాతీయ రహదారిపై గండ్రాజుపల్లె వంతెనపై మద్యం మత్తులో ఎదురుగా వస్తున్న టెంపోను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంటనే సిబ్బందితో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించి తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులను పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు 4లో

# అసైన్మెంట్ పట్టాలు మంజూరు

## 816 రైతులకు 520 ఎకరాలు భూ పంపిణీ
## ఎమ్మెల్యే వరప్రసాద్, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తిలు

గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో పేదలకు భూ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. భూ పంపిణీ కార్యక్రమంలో డిఆర్ఓ పెంచల కిషోర్, గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఆర్డీవో కిరణ్ కుమార్, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించామని పేర్కొన్నారు. 12 సంవత్సరాల అనంతరం పేదలకు భూ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. గూడూరు నియోజకవర్గంలో 816 మంది రైతులకి గాను 520 ఎకరాలకు అసైన్మెంట్ పట్టాలు ఇవ్వడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమమే అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాడని పార్టీలకు అతీతంగా పట్టాలు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిరణ్ కుమార్, మండల కన్వీనర్ బొమ్మిడ్డి శ్రీనివాసులు, కోట, వాకాడు, చిల్లకూరు, చిట్టమూరు, గూడూరు జడ్పిటిసిలు, ఉటూకురు యామిని, మనేం శీనయ్య, రౌతు రామకృష్ణ, చిప్పల వెంకటయ్య, వైసిపి సీనియర్ నాయకులు యలసిరిగోపాల్ రెడ్డి, కోడూరు మీరా రెడ్డి, నేదురుమల్లి రంజన్ రెడ్డి, మారం రెడ్డి అమర్నాధ్ రెడ్డి, వంక రమణయ్య, నరమాల రమణయ్య, ఎస్‌కె మోబిన్ భాష, ఎంఆర్‌ఓలు లీలారాణి, శ్రీనివాసులు, పద్మావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగంగమ్మల జాతరకు దక్షిణకైలాసం ముస్తాబు

## ఈనెల 5, 6న జాతర

శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త
ఓ వైపు చలి,మంచు దడపుట్టిస్తు ్నటే మరో వైపు జారత కమిటిలు ఏర్పాట్లులో తలమునకలై ఉన్నారు. డిసెంబర్ 5,6 తేదుల్లో జాతర నిర్వహించుటకు సిద్దం చేస్తున్నారు. ఇప్పటికే ఏడుగంగమ్మలు నిల్చు స్థలంలో కన్నులు మిరుమిట్లు కొల్పొనట్లు ముస్తాబు చేస్తున్నారు. రంగు రంగుల పూల అలంకారాలతో ముస్తాబు చేస్తున్నారు.రెండేళ్లుగా కోవిడ్ నిబంధనలతో ఏకాంతంగా నిర్వహించిన జాతర ఈ సారి భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఆధ్యాత్మిక క్షేత్రంగా దక్షిణకైలాసంగా భాసిల్లుతున్న శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతర అత్యంత వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించే ఏడుగంగమ్మల జాతర అత్యంత ప్రసిద్ది చెందింది. ఎక్కడైనా జాతరలు వేసవికాలంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతరను శీతాకాలంలో డిసెంబర్ మొదటి, లేదా రెండోవారంలో నిర్వహించడం ప్రత్యేకత. అంతేకాక జాతర అంటే మూలస్థానంలో అమ్మవారిని కొలువుదీర్చి పూజలు నిర్వహించి సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుంది. అయితే గంగాజటాధరుడు కొలువుదీరిన దక్షిణకైలాసంలో గంగమ్మతల్లి ఏడు రూపాలుగా భక్తులకు దర్శనమిస్తూ ఏడు ప్రాంతాల్లో కొలువుదీరి భక్తజన కొంగుబంగారంగా భాసిల్లుతూ కోరిన కోర్కెలుతీర్చే అమ్మవారిగా విశ్వరూపిణిగా దర్శనమివ్వడం ఈ ఏడుగంగమ్మల జాతర ప్రత్యేకత. ఏడు గంగమ్మల జాతరను ఆయా జాతర కమిటీలు ఏర్పడి పోటాపోటీగా గంగమ్మలను అలంకరించేందుకు చర్యలుతీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గంగమ్మ కొలువుదీరే మూలస్థానాలందు ప్రత్యేకంగా చలువపందిళ్ళు వేసి విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబుచేస్తున్నారు. అలాగే అమ్మవారు కొలువుదీరిన ఏడుగంగమ్మల ఆలయాన్ని ఇప్పటికే సర్వాంగ సుందరంగా రంగులతో తీర్చిదిద్ది ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో వెలుగులు నింపుతున్నారు.. చలువపందిళ్ళు వేసి భక్తులకోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నారు. అలాగే ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో తమ తమ గంగమ్మలను ప్రత్యేకంగా విభిన్నంగా ఉండేలా భక్తులను ఆకట్టుకునేలా చేసేందుకు అమ్మవారి వాహనాలను రూపుదిద్దుతున్నారు. ఇప్పటికే ఏడుగంగమ్మల ఆలయంలో ఏర్పాట్లును చేపడుతున్నారు.



ఏడుగంగమ్మల ఆలయం



## అంగన్‌వాడీ భవనం నిర్మాణంకు భూమిపూజ

కుప్పం, నవంబర్ 30 ప్రభాతవార్త



కుప్పం మున్సిపల్ పరిధి 22వవార్డులో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణం కోసం గురువారం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ భూమిపూజ చేశారు. త్వరగా భవన నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు వార్డుబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అధికారులతో చర్చించి పలు సమస్యలు పరిష్కరించారు. కొత్త డ్రైన్లు, సిసి రోడ్లు ఏర్పాటుకు ఎమ్మెల్సీ భరత్‌తో చర్చించి జిజిఎంపి నిధులతో పూర్తి చేసా_మన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ అరుల్, కౌన్సిలర్లు మోహన్‌రాం, రంగయ్య, సయ్యద్ అలీ, సోమశేఖర్, మునిరాజు, సురేష్, మణి,ఆంజనేయగుడి ఛైర్మన్ కుమరేష్, సలహాదారు ఆర్.శ్రీనివాసులు, వక్ఫ్‌బోర్డు సభ్యుడు అలీ, మురళీధర్, సిడిపిఓ అరుణశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కుప్పంలో రాయలసీమ రాజకీయ గర్జన

కుప్పంరూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త

కుప్పం పట్టణంలోని సుజ్ఞానంద ఆశ్రమం హాలులో శుక్రవారం రాయలసీమ రాజకీయ గర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా విడుదలై చిరుతగళ్ కచ్చి (విసికె)పార్టీ ఎన్నికల అవగాహన సదస్సు సైతం జరుగుతుందన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

## తిరుపతికి భారీగా తరలిన తెలుగుతమ్ముళ్లు

కుప్పంరూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త

తెదేపా అధినేత చంద్రబాబునాయుడు తిరుమల పర్యటనను పురస్కరించుకుని కుప్పం నుంచి తిరుపతికి భారీగా తెలుగుదేశం శ్రేణులు తరలివెళ్లారు. వివిధ వాహనాల్లో నేతలు రేణిగుంటచేరుకున్నారు. అధినేత చంద్రబాబును వీరు రేణిగుంట ఎయిర్‌పోర్ట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రబాబును కలసిన వారిలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, రాష్ట్ర నేతలు డా॥బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, మండల పార్టీ అధ్యక్షులు, ఇతర నేతలు ఉన్నారు.

## అప్కోస్పా రాష్ట్ర అధికారిచే పంటల పరిశీలన

శాంతిపురం, నవంబర్ 30 ప్రభాతవార్త




అప్కోస్పా రాష్ట్ర అధికారి వెంకటరావు గురువారం మండలంలోని బండపల్లి, చిన్నూరు, 64 పెద్దూరు గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా రైతులు సాగు చేస్తున్న రాగి పంట, పొలంబడి పొలాలను పరిశీలించారు. రైతులు అవలంబిస్తున్న విధానాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాగిపంట నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో ఎడిఎ అన్నపూర్ణదేవి, ఎఒ అప్కోజి, సర్పంచ్ కుమార రాజి, ఎఫ్‌పిఒ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, కన్సల్టెంట్ కోటేశ్వరరావు, ఆర్‌బికె అధికారులు నరేష్, సురేష్‌రెడ్డి, వినయ్, రాజేష్, రైతులు పాల్గొన్నారు.

## టేక్ హోం రేషన్ పంపిణీలో మార్పులు

తవనంపల్లె, నవంబర్ 30ప్రభాతవార్త:

వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్దిదారులకు అందించే టేక్ హోం రేషన్(టీహెచ్‌ఆర్)ను పంపిణీలో డిసెంబర్ నెల నుండి మార్పులు చేసినట్లు ఐరాల సీడీపీఓ జి.నిర్మల తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకున్న గర్భవతులు, బాలింతలకు అందజేస్తున్న టేక్ హోం రేషన్‌ను ప్రస్తుతం మొదటి, మూడవ శుక్రవారాల్లో అందిస్తున్నట్లు తెలిపారు. అయితే డిసెంబర్ నెల నుండి రెండు, నాల్గవ శుక్రవారాల్లో పంపిణీ చేయనున్నట్లు సీడీపీఓ నిర్మల తెలిపారు. కావున లబ్దిదారులు గుర్తించాలని ఆమె తెలిపారు.

## తహాశీల్ధార్‌ను సన్మానించిన డిసీసీ అధ్యక్షులు పోటూగారి భాస్కర్

వెదురుకుప్పం, నవంబర్ 28 ప్రభాతవార్త :



నూతనంగా తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జయంత్ కుమార్‌ను గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటూగారి భాస్కర్‌దుశాలువ తో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యలతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, తప్పనిసరి పరిస్థితులలో పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగడం పరిపాటైయిపోయిందన్నారు. దీంతో గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు. గతంలో దళారులను నమ్మి చాలామంది రైతులు మోసపోయారని పరిస్థితిని చక్కదిద్దాలని కోరారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహారించి ప్రజా సమస్యలను పరిష్కారించాలని కోరి న్నట్లు చెప్పారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హూమేష్ పాల్గొన్నారు. విఆర్‌ఏల సన్మానం : తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జయంత్ కుమార్‌ను మండల విఆర్‌ఏలు దుశాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఏలు రీగాన్, మధు, వెంకటేష్, భాస్కర్, రామూర్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కనకదాస జయంతి.. విగ్రహం ఏర్పాటుకు చర్యలు

కుప్పం, నవంబర్ 30 ప్రభాతవార్త



కురబకులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కనకదాస జయంతి వేడుకలను కుప్పం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కనకదాస చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం ఉడుపిలో శ్రీకృష్ణుడి దర్శనంకు కనకదాస వెళ్లగా అక్కడి అగ్రకులస్తులు కనకదాస తక్కువ కులస్తుడని ఆలయంలో అనుమతించకపోతే ఆలయం బయట ఏడ్చుతున్న కనకదాస వైపు శ్రీకృష్ణుడి విగ్రహం తిరిగిందంటే ఆయన మహిమ ఎంతో అర్థమవుతుందన్నారు. అలాంటి వంశస్తులైన కురబలు ఎంతో అదృష్టవం తులన్నారు. కనకదాస జయంతి సందర్భంగా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జరపాలని పేర్కొన్నారు. కుప్పంలో శ్రీ కనకదాస విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు,గోపీనాథ్, నేతలు నాగభూషణం, రామచంద్ర, రాజగోపాల్, మోహన్, లీలా వెంకటేష్,వసంతమ్మ, సత్యేంద్రశేఖర్, కన్నన్, మహేంద్ర పాల్గొన్నారు.

## తప్పులు లేకుండా ఓటర్ల జాబితా

– పూతలపట్టు ఆర్ఓ శివయ్య

బంగారుపాళ్యం, నవంబర్ 30 ప్రభాతవార్త:

ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు వుండరాదని డిప్యూటీ కలెక్టర్, పూతలపట్టు నియోజకవర్గ ఆర్ఓ శివయ్య సూచించారు. గురువారం స్థానిక తహసిల్దారు కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణ సూపర్‌వైజర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో 68 పోలింగ్ కేంద్రాలు వున్నాయని, ఈ పోలింగ్ కేంద్రాల్లో నూతనంగా ఓటర్ల నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. బూత్ లెవల్ అధికారులను పర్యవేక్షించడానికి ఏడుగురు సూపర్‌వైజర్లను ప్రభుత్వం నియమించిందన్నారు. ఈ సూపర్‌వైజర్లు ప్రతి రోజు బిఎల్‌ఓలు అందించిన ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా సరి చూడాలన్నారు. ఫాం-6 నందు నూతన ఓటరు, ఫాం-7 నందు ఓటర్ల జాబితాలో ఓటు తొలగింపు, ఫాం-8 నందు ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు వుంటాయని ఈ దిశగా బిఎల్‌ఓలు పని చేయాలన్నారు. డిసెంబర్ 30వ తేదీలోపు తుది జాబితా ప్రభుత్వం ప్రకటించనుందని, ఆలోపు తప్పులు లేకుండా ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ తహసిల్దారు అనిల్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ సర్వేయర్ ఇబ్రహీం, మండల సర్వేయర్ లావణ్య, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన సాహితీవేత్త 'గురజాడ'

చిత్తూరురూరల్, నవంబరు 30 ప్రభాతవార్త:



తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన సాహితీవేత్తలలో గురజాడ అప్పారావు ప్రముఖులని శ్రీమతి ఎన్‌పి సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.మనోహర్ తెలిపారు. గురువారం కళాశాలలో గురజాడ అప్పారావు వర్ధంతిని పురస్కరించుకొని తెలుగుశాఖ ఆద్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటుచేసారు. తెలుగుశాఖాధ్యక్షురాలు ప్రొఫెసర్ డా. ఉషారాణి మాట్లాడుతూ సాహిత్యంలో మానవతకు ప్రాధాన్యమిచ్చు నవకవిత్వానికి నాంది పలికి, కన్యాశుల్కం వంటి నాటకంలో సమాజంలోని దురాచారాలపై ధ్వజమెత్తారన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థినులు హర్షిత, ఉమాదేవి, పవిత్రలకు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపన్యాసకులు డా. జి.ధర్మమూర్తి, అధ్యాపకులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయానికి ఆవు దూడ విరాళం

కాణిపాకం, నవంబర్ 30 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంకు ఓ భక్తుడు గురువారం దేశీయ ఆవు, దూడను విరాళంగా అందజేశారు. తిరుపతికి చెందిన సుబ్రమణ్యం అనే భక్తుడు ఆవు, దూడను విరాళంగా అందజేశారు. వీటిని దాతలు ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో గోశాల నిర్వహకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## దళితుల పట్ల వివక్ష చూపితే కఠిన చర్యలు



వి.కోట, నవంబర్ 30 ప్రభాతవార్త

దళితుల పట్ల ఎవరైనా వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ చిట్టిబాబు, సిఐ లింగప్ప హెచ్చరించారు. నక్కనపల్లిలో పౌర హక్కుల దినం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రెండుగ్లాసుల విధానం, ఆలయాల్లో ప్రవేశాలను అడ్డుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సిసి రోడ్లు, డ్రైనేజీలు, స్మశానానికి దారిలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు అధికారులకు తెలిపారు. త్వరలోనే సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ మోహన్‌రెడ్డి, విఆర్వో సులేమాన్, నేతలు గణపతి, వినోద్, ప్రసాద్, ఆనంద్ పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## సిలికా మైన్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

కోట, నవంబర్ 30 ప్రభాతవార్త




కోట మండలం కర్లపూడి గ్రామ సమీపంలో 108 సర్వేనంబర్‌లో 3689 ఎకరాల్లో సిలికా మైన్స్ కోసం గురువారం అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న డిఆర్‌ఓ పెంచలకిషోర్ మాట్లాడుతూ రంగస్వామి కుమారన్ కంపెనీ ఏర్పాటు చేయడానికి విధివిధానాలు వివరించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. అయితే కొంతమంది ఇక్కడ సిలికా మైన్స్ నిర్వహించవద్దని, భవిష్యత్‌లో సాగునీరు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని వ్యతిరేకించారు. మరికొంతమంది ఇక్కడ ఏర్పాటు చేయడం తమకు అంగీకారమని చెప్పుకొచ్చారు. ఈ సభలో తహాశీల్దార్ పద్మావతి, ఎంపిడిఓ మారెళ్ల భవాని, పర్యావరణ శాఖ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూరుశాతం పక్కాగృహాలను పూర్తి చేయాలి

కోట, నవంబర్ 30 ప్రభాతవార్త



మండలంలో నిర్మిస్తున్న పక్కాగృహాలను నూరుశాతం పూర్తి చేయాలని ఎంపిడిఓ మారెళ్ల భవాని అధికారులను కోరారు. గురువారం స్థానిక ఎంఆర్‌సి భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మండలంలో 299 గృహాలు మంజూరయ్యాయని, ఇందులో 67 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. డిసెంబరు నెలాఖరులోగా అన్ని గృహాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## 2, 3 తేదీల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు

కోట, నవంబర్ 30 ప్రభాతవార్త

కోట మండలంలో డిసెంబర్ 2, 3 తేదీలలో అన్ని గ్రామ సచివాలయాల్లో ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తహాశీల్దార్ పద్మావతి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఓటు హక్కులేని వారు అర్హులుగా ఉంటే అటువంటి వారు ఈ రెండురోజుల పాటు జరిగే ప్రత్యేక శిబిరాల్లో పేర్లు నమోదు చేసుకోవచ్చని సూచించారు. జాబితాలో మార్పులు, చేర్పులు సవరణకు 9వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని కూడా తెలిపారు.

## నేటి నుంచి నల్ల బ్యాడ్జిలతో విధులకు హాజరు

కోట, నవంబర్ 30 ప్రభాతవార్త

అంగన్‌వాడీ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో డిసెంబర్ 1 నుంచి 5వ తేదీ వరకు నల్లబ్యాడ్జిలతోనే విధులకు హాజరవుతామని అంగన్‌వాడీ కార్యకర్తలు స్పష్టం చేశారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 8వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి దిగుతామని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలను రాష్ట్రప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. ఉద్యోగ విరమణ తర్వాత లబ్ధి తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.

## సిఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

వాకాడు, నవంబర్ 30, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వాకాడు సొసైటీ అధ్యక్షులు కొడవలూరు దామోదర్ రెడ్డి అన్నారు. వాకాడు మండలం నిడిగుర్తి గ్రామ సచివాలయ పరిధిలోని ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం సర్పంచ్ మల్లాపు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. వైసిపి జెండాను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలోని సంక్షేమ పథకాల డిస్ప్లేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూటికి నూరు శాతం పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు చేశారన్నారు. తీర ప్రాంతలా అభివృద్ధికి దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి చేసిన అభివృద్ధి మరెవరు చేయలేదన్నారు. ఆయన కలలు కన్నా డ్రీమ్ ప్రాజెక్టు బ్యారేజీ ద్వారా వేలమంది సాగు, తాగు నీరు రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలోని నిడిగుర్తి పంచాయితీ పరిధిలోని గ్రామ సచివాలయం, వెల్నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రాలను ఈ ప్రాంతంలో నిర్మించడం, అదేవిధంగా సిమెంట్ రోడ్లు వేయడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన నిధులైనని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ ఉదయ్ శేఖర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రౌతు రామకృష్ణ, ఏఎంసి ఛైర్ పర్సన్ నాగభూషణమ్మ, సర్పంచులు అనిల్ కుమార్ రెడ్డి, సిద్ధారెడ్డి, మధుసూధన్ రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటరత్నం, పెళ్లూరు కోటీశ్వర్ రెడ్డి, నాయకులు విజయరత్నం, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై వాహనాల క్రమబద్ధీకరణకు శ్రమించిన అధికారులు

తడ, నవంబర్ 30 ప్రభాతవార్త



తడ మండల పరిధిలో భారీ వర్షాలతో జాతీయ రహదారిపైకి వరద నీళ్లు ప్రవహించడంతో అధికారులు సాయంత్రం దాకా శ్రమించి నీటిని పక్కకు మళ్లించారు. ఎన్‌హెచ్16 రోడ్డుపై మధ్యలో ఉన్న డివైడర్లు తొలగించి నీటిని రైల్వేలైను వైపు మళ్లించడంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరించినట్లయింది. ఇక్కడ భారీ వర్షాల సమయంలో జాతీయ రహదారిపై తరచూ నీళ్లు నిలుస్తున్నాయి. ఎన్‌హెచ్ అధికారులు నీరు నిలవకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టలేకపోతున్నారు. ఫలితంగా ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ రహదారిపై కిలోమీటర్ల దూరం వాహనాలు నిలిచిపోవడంతో పాటు ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల మధ్య ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. గత రెండురోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది. అయితే స్థానిక తహశీల్దార్ జయజయరావు, ఎస్ఐ జెపి శ్రీనివాసరెడ్డిలు స్పందించి పోలీసు సిబ్బంది వెళ్లి జాతీయ రహదారి అథారిటీ వారితో కలిసి ఇక్కడ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. గురువారం సాయంత్రం దాకా అధికారులు రోడ్డుపైనే ఉండి పరిస్థితిని పర్యవేక్షించారు.

## ఛైర్ పర్సన్ చాంబర్ వద్ద నిరసన తెలిపిన వైసిపి కౌన్సిలర్ కృష్ణమూర్తి

వెంకటగిరి, నవంబర్ 30, ప్రభాతవార్త



మున్సిపల్ కమిషనర్‌కు తాను చెప్పిన పనులు చేయడం లేదని 13వ వార్డు వైసిపి కౌన్సిలర్ కాస్ట్ కృష్ణమూర్తి ఛైర్ పర్సన్ చాంబర్ ముందు నిరసన తెలిపారు. తన వార్డులో ఉన్న స్వీపరు, సచివాలయ ఉద్యోగిని పనులు సక్రమ చేయలేదని, మార్చుమని చెప్పే నెలలు గడిచిన మార్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జరిగిన మున్సిపల్ సమావేశంలో ఆయన కమిషనర్‌ను తాను చెప్పిన పనులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వారిని వేరే వాటికి మార్చావని కానీ వారు అక్కడ జాయిన్ కాలేదని కమిషనర్ వెంకటరామయ్య, కౌన్సిలర్‌కు చెప్పారు. తాను చెప్పిన పనులు చేసే వరకు మున్సిపల్ సమావేశానికి రాని కౌన్సిలర్ అలిగి వెళ్లిపోయారు. ఛైర్ పర్సన్ నక్క భానుప్రియ జోక్యం చేసుకుని మీరు చెప్పిన పనులను చేస్తానని కౌన్సిలర్ నచ్చ చెప్పినా వినకుండా వెళ్ళిపోయారు.

## తిమ్మానాయుడుపాలెంలో పౌరహక్కుల దినోత్సవం

కోట, నవంబర్ 30 ప్రభాతవార్త

కోట మండలం తిమ్మానాయుడుపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మారెళ్ల భవాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన నేడు ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసి స్థాయి నుంచి మంత్రులు స్థాయి వరకు పదవులు దకినకంచుకున్నారని చెప్పారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించడం వల్ల ఎంతోమంది వివిధ శాఖల్లో ఉద్యోగులగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా ఇంకా రాజ్యాంగం గురించి బడుగు, బలహీన వర్గాల ప్రజలు తెలుసుకోవాలన్నారు. చట్టాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు.

## చంద్రబాబు నాయుడును కలిసిన డాక్టర్ మస్తాన్ యాదవ్



బాలాయపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త

మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు తిరుమల దర్శనానికి వచ్చిన సందర్భంగా డాక్టర్ మస్తాన్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ మస్తాన్ యాదవ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిని కూడా మస్తాన్ యాదవ్ కలిశారు. చంద్రబాబు నాయుడు రేణిగుంటకు చేరుకోగానే నియోజకవర్గ నుండి మస్తాన్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు చంద్రబాబు నాయుడుకి జిందాబాద్‌లు కొడుతూ స్వాగతం పలికారు. ఆయనతో పాటు నాయకులు ఉన్నారు.

## ఈ స్కూటర్ ఎవరిది...?



చౌడేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త

టివిఎస్ కంపెనీకి చెందిన హెవీడ్యూటీ స్కూటర్ ఎవరిదని గ్రామస్తులంటున్నారు. చౌడేపల్లి-పలమనేరు ప్రధాన రహదారిలో దుర్గసముద్రం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా వున్న శ్రీనివాసులురెడ్డి మామిడితోటలో టివిఎస్ స్కూటర్‌ను వుంచారు. కర్ణాటక రిజిష్ట్రేషన్ కల్గిన కెఎ07ఎస్ 2773నంబరుతో టివిఎస్ స్కూటర్ వుంది. గత నాలుగు రోజులుగా మామిడి తోటలోనే వుండటంతో దుర్గసముద్రంకు చెందిన డీలర్ వెంకట్రమణ, శ్రీనివాసులురెడ్డి గ్రామంలోకి తరలించారు.

## చంద్రబాబును కలసిన తెదేపా నేతలు

కుప్పం, నవంబర్ 30 ప్రభాతవార్త

తిరుమల శ్రీవారి పర్యటనకు విచ్చేసిన తెదేపా అధినేత చంద్రబాబునాయుడును కుప్పం తెదేపా నేతలు కలిశారు. తిరుపతిలో చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యదర్శి, పార్టీ విస్తరణ కమిటీ అధ్యక్షుడు డా॥ సురేష్‌బాబు, సభ్యులు కన్నన్, రాజారాం, జయరాం, బాలాజీ, బాబు, రామచంద్ర, సత్యేంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్పపీడనంపై అధికార యంత్రాంగం అప్రమత్తం

వరదయ్యపాళెం,నవంబర్ 30 ప్రభాతవార్త



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన వర్షాలు విస్తరింగా కురుస్తాయని మండల తహిశీల్దార్ గౌరీశంకర్ చెప్పారు.ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వీఆర్వోలు, వీఆర్ఏలు, అందరు ఆయా గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. స్దానిక కార్యాలయాంలో కూడా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందాన్నరు. ప్రజలు ఎవరూ లోతట్టు గ్రామాల్లో ఉండకూడదన్నారు. పూరిగుడిసెలు ఉన్నవారు భవనాల్లోకి చేరుకొవాలన్నారు.

## నిరుపేద కుటుంబానికి సిపాయి భరోసా

శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రాజెక్టు వీధిలో నివాసం ఉంటున్న దక్షిణాది మునికుమార్ అనారోగ్యంతో మృతిచెందగా



గురువారం కర్మక్రియల సందర్భంగా చిత్తూరు జిల్లా ఎంఎల్‌సి మరియు రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం మృతుని కుటుంబానికి తానున్నానంటూ భరోసా కల్పిస్తూ సుమారు 40రకాల సరుకులతో కూడిన నిత్యావసర సరుకులు వారి కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు రత్నంరెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## వైభవంగా సంకటహర చతుర్ధి

పుత్తూరురూరల్, నవంబరు 30 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని పలు వినాయకస్వామి ఆలయాల్లో సంకటహర చతుర్థి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ తరుణ గణపతి ఆలయం శ్రీ సెల్వ గణపతి ఆలయం, బజారువీధిలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయం, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలోని వినాయకస్వామికి మండల పరిధిలోని తొరూరు గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో కూడా విశేష పూజలు, అభిషేకాలు, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి కర్పూర హారతులు ఇచ్చి పూజలు చేశారు.



## వేడుకగా సంకష్టహరచతుర్ధశి

తిరుపతి(క్రీడా)నవంబర్30ప్రభాతవార్త:

వినాయకసాగర్‌లోని వరసిద్ధి సంకల్ప వినాయకస్వామి ఆలయంలో గురువారం సాయంత్రం సంకష్టహ రచతుర్ధశి పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు జరిపించి,భక్తులకు ప్రసాదం వితరణ చేశారు

## చంద్రబాబుకు బెల్లంకొండ అభివందనం

చంద్రగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటనను పురస్కరించుకుని ఆ పార్టీ నాయకుడు రంగంపేటకు చెందిన బెల్లంకొండ రమేష్ రాయల్ అభివందనం తెలిపారు. తమ ఆరాధ్యనాయకుడు తిరుమల పర్యటనకు వస్తుంటడంతో తిరుపతిలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు చంద్రబాబు నుండి ఆత్మీయ పలకరింపు లభించడంతో హర్షం వ్యక్తం చేశారు.

## చదువుకున్న ప్రతి విద్యార్ధికి ఉద్యోగం వచ్చేలా పోరాడుదాం

పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సిఎస్. సాగర్

గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త




చదువుకున్న ప్రతి విద్యార్ధికి ఉద్యోగం వచ్చేలా పోరాడుదామని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సిఎస్ సాగర్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో నెల్లూరు జిల్లా పిడిఎస్‌యు 16వ మహాసభ ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా వచ్చిన పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర కార్యదర్శి సిఎస్ సాగర్ మాట్లాడుతూ చదువుకున్న ప్రతి విద్యార్ధికి ఉద్యోగం వచ్చే విధంగా ఒకరు పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నిరుద్యోగ సమస్య తీరడం లేదు. విద్య వైద్యమును కార్పొరేట్ చేతుల్లో పెట్టారు. అందరూ అంగట్లో సరుకులాగా వైద్యమును కొనుక్కోవాల్సిన పరిస్థితి వచ్చింది. విద్యార్థులు సమస్యల కోసం పోరాటం చేయాలిని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలు ఇక రకాల సమస్యలతో ఉన్నాయి. ముఖ్యంగా పాలిటెక్నిక్ ఐటి టెక్నికల్ కాలేజీల్లో సమస్యలు పరిష్కరించే వరకు విద్యార్ధులు పోరాటం చేయాలి అదే విధంగా సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశాలలో మౌళిక సదుపాయాలు కొరకు విద్యార్ధులు అందరూ కలిసికట్టుగా ఉద్యమించాలి. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ ఇంచార్జి పి. చరణ్, జిల్లా కమిటీ సభ్యులు షారుక్, ఆశిర్, సంతోష్, చరణ్, దాదాపు 100 మంది విద్యార్ధులు పాల్గొన్నారు.

## విగ్నేష్ మినరల్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయం సేకరణ

చిల్లకూరు, నవంబర్ 30, ప్రభాతవార్త



మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో గురువారం సర్వే నంబర్ 87/1,2, 88/1, 170/పిలో ఉన్న సిలికా ఇసుక భూమిని విగ్నేష్ మినరల్ వారు డాఆర్ఓ పెంచల కిషోర్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ముందుగా గ్రామస్తుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. విగ్నేశ్వర మెంటల్ సిల్కా ఇసుక తవ్వి అమ్ముకునేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదని గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా ఎన్జీవోస్ మాట్లాడుతూ సిఆర్ యాక్టీవిటీ నిబంధనలకు అణువుగా సిలికా ఇసుక సంపదను తవ్వి తరలించాలన్నారు. అనంతరం డిఆర్ఓ పెంచల కిషోర్ మాట్లాడుతూ సిఆర్ యాక్టివ్ ద్వారా ఆ గ్రామంలో కనీసం ఏర్పాటు చేయాలని త్రాగునీరు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుకోవాలని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ ఈఈ ఎ. నరేంద్రబాబు, తహశీల్దార్ కె. శ్రీనివాసులు, వీఆర్వోలు గిద్దలూరు రమణయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నాసా ప్రాజెక్ట్‌కి ఎంపికైన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా నాసా కిట్లు పంపిణీ

గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నాసా ప్రాజెక్ట్‌కి ఎంపిక కాబడిన విద్యార్ధులకు పలువురు ప్రముఖులు చేతులు మీదుగా నాసా కిట్లను అందజేసారు. ముందుగా నాసా ప్రాజెక్ట్‌లో పాల్గొనడం యొక్క ప్రాముఖ్యతను విద్యార్ధులకు తెలియజేయుటకు విద్యార్ధులకు సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా డిప్యూటీ ఈవో శివప్రసాద్ రెడ్డి, నాడు నేడు జిల్లా కోఆర్డినేటర్ రామచంద్రరెడ్డి, ఐఇఆర్‌టి జిల్లా కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, ఎంఇఓ 2 కాంచనలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కోటా శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్ధులు అందరూ కూడా సైన్స్ అండ్ టెక్నాలజీ, అంతరిక్ష పరిశోధనలో పరిశోధనలు జరిపి సరికొత్త ఆవిష్కరణలు చేయాలని సూచించారు. నాసా ప్రాజెక్టులో పాల్గొన్న విద్యార్ధులకు శ్రీ చైతన్య మేనేజ్మెంట్ పంపించినటువంటి ఒక టి షర్ట్, నాసా బ్యాడ్జి, డైరీ , పెన్ను కలిగినటువంటి నాసా కిట్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్‌లు శ్రీహరి, హరిబ్రహ్మాయాదవ్, గాంధీ, ప్రైమరీ ఇంచార్జి చందన, ప్రీ ప్రైమరీ ఇంచార్జి కిరణ్మయి, ప్రైమరీ కో ఆర్డినేటర్ అప్సర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు మురళిలు పాల్గొన్నారు.

## సచివాలయం చోరీ కేసులో నిందితుడు అరెస్టు

-రూ.1.50లక్షల సొత్తు స్వాధీనం

.శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త



పురపాలక సంఘ పరిధిలోని 9వ వార్డు సచివాలయంలో నవంబర్ 21వ తేదీన జరిగిన చోరీ కేసుకు సంబందించి నిందితున్ని అరెస్టుచేసి రూ.1.50లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు టుటౌన్ సిఐ మల్లిఖార్జున తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఒంగోలుకు చెందిన అంకమ్మ కుమారుడు దానయ్య గత కొన్ని సంవత్సరాల క్రితం భార్యభర్తల మద్య వివాదాలు తలెత్తడంతో విడిపోయారు. దీంతో దానయ్య తొట్టంబేడు మండలం రామచంద్రాపురం గ్రామంలో నివాసం ఉంటూ ఆటో నడుపుకుని జీవనం సాగిస్తున్నాడు. రోజు రాత్రివేళల్లో ఏరియా ఆస్పత్రి వద్ద ఆటో నిలుపుకుని ఉండేవాడని ఈనేపథ్యంలో సచివాలయంలోని ప్రాంగణంలోనే మద్యం సేవించేవాడని సులభంగా నగదు సంపాదించాలన్న లక్ష్యంతో చోరీకి పాల్పడినట్లు తెలిపారు. గత నెల 21వ తేదీన రాత్రి 11.30గంటల ప్రాంతంలో సచివాలయతాళాన్ని పగులగొట్టి అందులో ఉన్న రెండు కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాప్, బ్యాటరీలు, ఆధార్‌కార్డు వేలిముద్రలు తీసుకునే డివైజ్, ట్యాబ్, చోరీ చేసి ఆటోలో తీసుకెళ్ళాడు. దీనిపై సిసి కెమెరాల్లో పరిశీలించిన తాము బుధవారం సాయంత్రం అనుమానాస్పదంగా వెళ్తున్న ఆటోను గుర్తించామని దీంతో నిందితున్ని పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈకేసును చేధించడంతో కానిస్టేబుల్ శ్రీనివాసులు కీలకపాత్ర పోషించారన్నారు.

## చోరీల నియంత్రణకు ప్రజలు సహకరించాలి

.తొట్టంబేడు, నవంబర్ 30 ప్రభాతవార్త



పట్టణంలోని టుటౌన్ పరిధిలో చోరీల నియంత్రణకు ప్రజలు సహకరించాలని సిఐ మల్లిఖార్జున తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలో చోరీల నియంత్రణకు రెండు నెలల క్రితం ఆర్టీసి బస్టాండు వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్‌రూంను ఏర్పాటుచేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి అపార్టుమెంట్లు, చర్చిలు, మసీదులు, దేవాలయాల్లో సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని లేదంటే చర్యలు తప్పవని తెలిపారు. ఇప్పటికే టుటౌన్ పరిధిలో ఉన్న అపార్టుమెంట్‌నిర్వాహకులకు, చర్చిలు, మసీదులుకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నోటీసులు ఇచ్చామన్నారు. ఎరైనా ఇతర ప్రాంతాలకు వెళ్తున్న వారు ముందుగా పోలీసులకు సమాచారం అందిస్తే ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ద్వారా ఇంటి వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు పోలీసుల గస్తీ ఉంటుందన్నారు. అపార్డుమెంట్లు వద్ద రాత్రివేళల్లో లైట్లువేసి ఉంచాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. చోరీల నియంత్రణకు ప్రజలు సహకరించాలని కోరారు.

## భాష్యం మెగా క్విజ్ పోటీల్లో శ్రీకాళహస్తి విద్యార్ధుల ప్రతిభ

శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త



భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో మెగా క్విజ్ కాంటెస్ట్ తిరుపతి భాష్యం స్కూల్‌లో జరిగింది.ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ మార్గదర్వకత్వంలో జెడిఓ లక్ష్మణ్ ఆధ్వర్యంలో వివా ఎడ్యుకేషన్ మెగా క్విజ్ కాంటెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తిరుపతి మరియు ఒంగోలు జోన్ల మద్య నిర్వహించగా తిరుపతి జోన్ ప్రధమస్దానంలో గెలుపొందింది. అందులోశ్రీకాళహస్తి భాష్యం పాఠశాల విద్యార్ధులు 8మంది యు, ఆరిష్, పి.సంజయ్‌కృష్ణ, జోషిత, దీరజ్, సాయి, వేదాంత్‌రెడ్డి, నీహారిక, ముద్దాచెంచుకార్తీకేయరెడ్డి, చరణ్‌తేజలు పోటోల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా బ్రాంచి ప్రిన్సిపల్ హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్ధులకు పాఠశాల స్థాయి నుంచి వివిధ రకాల పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్ధులను అభినందిస్తూ సర్టిఫికెట్లు, బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నిరోషా, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిజిటల్ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

.శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణంలోని బాబుఅగ్రహారం పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశంలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, కెవిబిపురం మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సమావేశంలో సోషల్ ఫోరం ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా కూనాటి సురేష్‌ను ఎన్నుకోగా, కాంప్లెక్స్ ప్రతినిధులుగా గౌరవాధ్యక్షులుగా బెల్లంసుధాకర్, అధ్యక్షులుగా మాధవయ్య, ప్రధాన కార్యదరిశ్ర కుమార్, సహాయ కార్యదర్శిగా వేమాలయ్య, కోశాధికారిగా చలం, మహిళా ప్రతినిధిగా నాగశిరోమణి, ఉపాధ్యక్షులుగా నజీర్‌ఖాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ సాంఘిక శాస్త్రానికి అవసరమైన డిజిటల్ పవర్ పాయింట్లు, వీడియోలు, పాఠ్య ప్రణాళికలు, వార్షిక ప్రణాళికలు, బోధన, అభ్యసన సామగ్రి, మెలకువలు, ఆన్‌లైన్ క్విజ్‌లు, మోడల్ పేపర్లపై చర్చించారు.

## జగ్గరాజు పల్లిలో ప్రత్యేక ప్రార్ధనలు

తిరుపతి మహిళావర్సిటీ, నవంబర్ 30, ప్రభాతవార్త :



మండలంలోని జగ్గరాజుపల్లిలో గురువారం సెంట్ మార్కు చర్చిలో దైవ సేవకులు యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మెన్,డా.ఎలమంచి ప్రవీణ్ పాల్గొన్నారు. అనంతరం దైవ సేవకులుకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యుసీడబ్ల్యు,అధ్యక్షులు నక్కపాల్ మనోహర్, రెవరెండ్ విండోటి బాబు మోహనయ్య, స్మాలన్ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## "బ్లాక్ బాండ్" తెగులుతో దిగుబడి నష్టం

ఏఐసి వారి ఎస్ఆర్‌కె తక్కువ ప్రీమియంతో భీమా

ఉద్యానవన మండల అధికారి శైలజ

చంద్రగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త:



బ్లాక్ బాండ్ తెగులుతో మామిడి దిగుబడి నష్టం వాటిల్లగలదని ఉద్యానవన మండల అధికారి శైలజ అన్నారు. చంద్రగిరి, పాకాల మండలాలలో మామిడి పంటకు అవసరానికి మించి నీరు పారించిన పంటలకు 5 నుండి 10 సెంటీమీటర్లు పొడవు గల నల్లని వలయాల ఏర్పడటాన్ని గమనించవచ్చని అన్నారు. రైతులు నల్లని మచ్చలను గమనించిన వెంటనే కాఫర్ ఆక్సీ క్లోరైడ్ శిలీంధ్ర నాశిని మందును పేస్టు వలె చేసి మచ్చలపై బ్రష్‌లతో పూయాలనీ లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటిలో కలిపి చెట్టు కొమ్మలు బాగా తడిచే విధంగా పిచికారీ చేయడం ద్వారా తెగులును సమర్ధవంతంగా నివారించవచ్చున్నారు. పంట నష్టాల నుండి రైతులను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా (ఏఐసి) తక్కువ ప్రీమియంతో సంపూర్ణ రీతూ కవచ్ (ఎస్ఆర్‌కె) అనే భీమా పథకంను ముందుకు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇందులో రైతులు 15 డిశంబర్ 2023 నుండి 31 మే 2024 వరకు ఎకరాకు రూ.1416/-లు ప్రీమియం చెల్లించాల్సి వుంటుందన్నారు. అధిక వర్షపాతం, అధిక ఉష్ణోగ్రత, గాలిలో తేమ శాతం, ఉష్ణోగ్రతలలో వ్యత్యాసం, అధిక గాలి వేగం వంటి అంశాల ఆధారంగా మాత్రమే ఎకరాకు రూ.24000/-లు భీమా ఏఐసి ద్వారా రైతుకు చెల్లించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన రైతులు డిశంబర్ 14 లోపు ప్రీమియంతో పాటు రైతు ఆధార్, బ్యాంక్ పాస్ బుక్, పట్టాదార్ పాస్ బుక్, కౌలు రైతు అయితే కౌలుదారు ధృవీకరణ పత్రం తీసుకుని రైతు భరోసా కేంద్రాలను గానీ, ఏఐసి ఇన్సూరెన్స్ ఏజెంట్‌ను సంప్రదించాలని కోరారు.

## వైభవంగా శ్రీ ముత్యాలమ్మ వార్షికోత్సవ వేడుకలు

చంద్రగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఐతేపల్లి, నూలివెంకన్న కోటపల్లిలో వెలసియున్న శ్రీ ముత్యాలమ్మ దేవస్థానంలో గురువారం 8వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన టిడిపి ఎంఎల్ఏ అభ్యర్ధి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డికి ఆలయ నిర్వహకులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని వేకువజామున అమ్మవారికి అభిషేకాధికాధి నిత్యకైంకర్యాలను శాస్త్రోక్తంగా జరిపించారు. అమ్మవారిని వివిధ రకాల సుగంధ భరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించారు. అనంతరం మేళతాళాలు మంగళ వాయిధ్యాల నడుమ ఆమె అమ్మవారికి కలశంలో పవిత్ర జలాలను తీసుకుని ఆలయ ప్రదక్షిణ గావించి అర్చకులకు అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న సుధారెడ్డికి ఆలయ కమిటీ తీర్ధప్రసాధాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ఏజి పల్లి బాల, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తఆంజనేయస్వామి అక్షింతలు ఊరేగింపు

పుత్తూరురూరల్, నవంబరు 30 ప్రభాతవార్త:



అయోధ్య నుంచి శ్రీరాముడిని అభిషేకించిన అక్షింతలను పుత్తూరు పట్టణంలోని శ్రీ ఆర్యవైశ్య సంఘ నాయకుల ఆధ్వర్యంలో శ్రీ భక్త ఆంజనేయ ఆలయం నుంచి శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయానికి గురువారం సాయంత్రం మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పుత్తూరు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి ఆలయ చైర్మన్ ఓలేటి మహేశ్వరరావు మాట్లాడుతూ అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయానికి తీసుకొచ్చినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులతో పాటు, పుర ప్రజలు పాల్గొన్నారు.

## సంఘసంస్కర్త గురజాడ అప్పారావు

తిరుపతి(క్రీడా)నవంబర్30ప్రభాతవార్త:



సమాజంలో పలు రకాల వ్యత్యాసాలను అరికట్టి వితంతు వివాహాలను ప్రోత్సహించిన మహానుభావుడు గురజాడ అప్పారావు అని రాయలసీమ రంగస్థలి సంస్థ చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డితెలిపారు. కన్యాశుల్కం నాటకాన్ని రచించి ప్రజల్లో ఒక చైతన్యస్ఫూర్తిని నింపారన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అనే నినాదంతో మార్గాన్ని చూపిన ఆదర్శవాది అన్నారు. గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కెఎన్ రాజా,కస్పా పద్మనాభమ్,రవికుమార్, కొత్తపల్లి శంకరయ్య కళాకారులు పాల్గొన్నారు

## రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరిన నగరి టీడీపీ నాయకులు

నగరి, నవంబరు 30 ప్రభాతవార్త:

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం పర్యటనలో భాగంగా టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ ఆధ్వర్యంలో నగరి నియోజకవర్గం నుంచి టీడీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలకడానికి రేణిగుంటకు బయలుదేరి వెళ్లారు. జై బాబు జైజై బాబు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ప్రభుత్వ సలహాదారు సజ్జలకు ఘనస్వాగతం



కోట,నవంబర్ 30 ప్రభాతవార్త : ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి గురువారం ఉమ్మడి నెల్లూరు జిల్లాకు వచ్చిన సందర్భంగా తిరుపతి జిల్లావైకాపా, అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటి డెవల్‌మెంట్ బోర్డు ఛైర్మెన్, వెంకటగిరి సమన్వయకర్త,నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం పరిశీలికులకు , సిఈఇ, సభ్యులు కొడవలూరు ధనుంజయరెడ్డి, దీపక్‌రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛాని అందచేసి స్వాగతం పలికారు.వారు వెంట ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిలు కూడా ఉన్నారు.

## ఈనెల 2వ తేదీ నుంచి భారీ వర్షాలు-కంట్రోల్‌రూం ఏర్పాటు



శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త : ఈనెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ ద్వారకానాథ్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లో సంబందిత విఆర్‌ఓలను అప్రమత్తం చేశామని, సిబ్బందిని అందరినీ అందుబాటులో ఉండాలని ఆదేశించామన్నారు. సచివాలయ సిబ్బంది, విఆర్‌ఓలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటున్నామన్నారు. వర్షాలకు ఇబ్బందులు తలెత్తితే వెంటనే 9491077045 నంబర్‌కు పోన్‌చేయాలని కోరారు.

## కార్తీక దీపం పరమపవిత్రం



శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త : కార్తీక మాసం సందర్భంగా ఆకాశదీపాన్ని ఆలయంలోని ఊంజల్ సేవ మండపం ఎదురుగా ఆకాశదీపాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు భక్తిశ్రద్ధలతో వెలిగించారు. ఈ ఉత్సవంలో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, డిప్యూటీ ఈవో జె.వెంకటసుబ్బయ్య, ప్రత్యేక ఆహ్వానితులు, వేదపండితులు మరియు అర్చకులు చందుశర్మ, మరియు దేవస్థానం సిబ్బంది, ఛైర్మన్ సిసి సుదర్శన్‌రెడ్డి, దాము , ఏడుగంగమ్మల ఆలయ కమిటీ ఛైర్మన్ పోలస్వామి స్వర్ణమూర్తి తదితరులుతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## వర్షంలోను శివయ్య దర్శనానికి నిరీక్షణ

### -20వేలమంది భక్తుల దర్శనం



శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త : తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుంచి పట్టణంలో వర్షం కురుస్తుండడంతోపాటు సోమవారం ఓమోస్తారు వర్షం పడడంతో ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్ల దర్శనానికి సుమారు 20వేలమంది వరకు ఆలయ దర్శనానికి విచ్చేసి స్వామిఅమ్మవార్లను దర్శించు కున్నారు. దీంతో ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. వర్షం కురుస్తున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. కార్తీకమాసంతో ప్రతిరోజు భక్తులతో కళ కళ లాడుతుంది, అధికారికంగా అందించిన సమాచారం మేరకు 20వేల మంది దర్శించుకున్నారు. ఆలయంలో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓలు ధనపాల్, ఎఇఓ సతీష్‌మాలిక్‌లు ఎవ్వరైనా టిక్కెట్లు కొనుగోలు చేయాలని ఆదేశించటంతో ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు రికార్డు స్థాయిలో అమ్ముడు పోయాయి. ఓవైపు కార్తీక మాసం కావడంతో సోమవారం దీపాలు వెలిగించేందుకు భక్తులు స్థానికంగానే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి రావడంతో దీపాల వెలిగింపుకు దేవస్థానం ఓ ప్రత్యేకషెడ్డును ఏర్పాటు చేయడంతో దీపాలు వెలిగించే మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బందుల లేకుండా చేశారు.

**సామన్య భక్తుల తిప్పలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది. లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం,ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు.

## గణనాధుని దర్శించుకున్న మాజీ మంత్రులు



కాణిపాకం, నవంబర్ 30 ప్రభాతవార్త: రాష్ట్ర మాజీ మంత్రులు పి.నారాయణ, గంటా శ్రీనివాసరావులు సినీ నటుడు అశోక్‌కుమార్‌తో కలసి గురువారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, విఘ్నేష్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైస్సాఆర్‌కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుదర్శన్‌రెడ్డి మృతి

## మంత్రులు, మాజీ మంత్రి చెంగారెడ్డి, సత్యవేడు ఎమ్మెల్యేలు సంతాపం







నారాయణవనం, నవంబర్ 30 ప్రభాతవార్త : సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండలానికి చెందిన సీనియర్ వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిపి, డిసిసిబి డైరెక్టర్ పెల్లేటి సుదర్శన్‌రెడ్డి (78) గురువారం ఉదయం 11.30గంటలకు మృతి చెందారు. గత 15 రోజులుగా ఆయన అనారోగ్య సమస్యతో చెన్నై అపోలో ఆస్ప త్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణ వార్తను తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు రెడ్డివారి చెంగారెడ్డి, సత్య వేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శ్రీశైలం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, రిటైర్డ్ జడ్జి టి.దొరస్వామి, వైకాపా నాయకులు మృత దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సుదర్శన్‌రెడ్డి భార్యను, కుమారులను పరామర్శించి ఓదార్చారు. 1989వ సంవత్సరం నుంచి రాజకీయాల్లో వుంటూ కాంగ్రెస్ పాలనలో నారాయణవనం ఎంపిపిగా, డిసిసిబి డైరెక్టర్‌గా పని చేశారు. అలాగే 2014లో కాంగ్రెస్ నుంచి వైఎస్సాఆర్‌కాంగ్రెస్‌పార్టీలో చేరి పార్టీ కోసం అంకిత భావంతో పని చేశారు. 2019 ఎన్నికల్లో సత్యవేడు ఎమ్మెల్యేగా కోనేటి ఆదిమూలం గెలుపులో కీలక భూమిక పోషించారు. ఎంతో మందిని రాజకీయాలకు పరిచయం చేసి సర్పంచ్, ఎంపిటీసి, జడ్పీ టీసీ, ఎంపిపిలుగా చేసిన ఘనత ఆయనకు దక్కుతుంది. ఆయన కంటూ నారాయణవనం మండలంలో ఓ వర్గంను ఏర్పాటు చేసుకొని నమ్ముకున్న వారికి అండగా వుండేవారు. పెద్దాయనగా పేరు తెచ్చుకున్న సుదర్శన్‌రెడ్డి కనుసందులో ఉద్యోగులు, రాజకీయ నాయకులు రాజకీయం చేసేవారు. ఆయన మృతితో నారాయణవనం మండలంలోని వైకాపా నాయకులు, ఆయన అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నారాయణవనం గురువారం రాత్రికి నిండిపోయింది. నివాళి అర్పించిన వారిలో వైకాపా మండల అధ్యక్షుడు వి.సోరకాయలు, మండల సచివాలయ కన్వీనర్ కోనేటి బాబు, సర్పంచులు కె.సాయిరవికుమార్, కెజి శారదమ్మ గణేషన్, మురుగేశం, అయ్యప్ప శశికళ, రామమూర్తి, గుణశేఖర్, నాగూరు, కుప్పస్వామిరెడ్డి, భూపాల్‌రెడ్డి, రమేష్, ధర్మ లింగం, స్వర్ణలత, సుబ్రమణ్యంరెడ్డి, ఏలుమలై, ఎంపిటిసిలు తదితరులు వున్నారు.

**నేడు మంత్రులు, ఎమ్మెల్యేలు రాక :**

వైస్సాఆర్‌కాంగ్రెస్‌పార్టీ నాయకులు పి సుదర్శన్‌రెడ్డి మృతి చెందడంతో శుక్రవారం పలువురు మంత్రులు, ఎమ్మెల్యేతో పాటు ప్రముఖ రాజకీయ నాయకులు హాజరవుతారని తెలిపారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు : ఎస్ఈబి ఇన్స్పెక్టర్



వెంకటగిరి, నవంబర్ 30, ప్రభాతవార్త : గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు చేసి ఆరు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు తెలిపారు. వెంకటగిరిలోని ఎస్ఈబి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి, జిల్లా ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి ఏ. రాజేంద్ర, ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద కర్ణాటక రాష్ట్రంకు చెందిన దేవాంగ ప్రకాష్ చంద్ర కీర్తి, దొడ్డ ఉగ్రప్ప యోగేష్ అను ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద 75000 విలువ గల ఆరు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి గురించి వివరములు అడుగగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు మండలం అరకు వ్యాలీలో గల ఆర్టీసీ బస్టాండ్ వద్ద తనకు స్నేహితుడైన కిల్లో ప్రభు పరమేష్ అను వ్యక్తి వద్ద ఒక కేజీ 5 వేల రూపాయిల చొప్పున అనగా ఒక్కొక్క రెండు కేజీల ప్యాకెట్‌ను పదివేల రూపాయిలు చొప్పున మొత్తం మూడు రెండు కిలోల ప్యాకెట్లను 30 వేల రూపాయిలకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. తన స్నేహితుడైన దొడ్డబల్లాపూర్ ఉగ్రప్ప యోగేష్ ఇద్దరము కలిసి బెంగళూరులో మా సొంత ప్రదేశం వద్ద అమ్ముకొనుటకు తీసుకుని వెళుతున్నామని చెప్పినట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను గంజాయిని బెంగళూరులో మా సొంత ప్రదేశం వద్ద అమ్ముకొనుటకు తీసుకొని వెళుతున్నామని చెప్పినట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను గంజాయిని బెంగళూరులో ఎక్కడ, ఎలా అమ్ముతుంటారని అడుగగా అందులకు వారిద్దరూ తమ ఇద్దరికీ స్నేహితుడైన ఎస్ఆర్ వరుణ్ బెంగళూరులోని గల ఈస్ట్ వెస్ట్ కాలేజీలో బీకాం చదువుతున్నటు వంటి తమ స్నేహితుడైన వ్యక్తికి రెండు కేజీల ప్యాకెట్‌ను 25 వేల రూపాయలకు అమ్ముతామని చెప్పారు. పై దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సబ్ - ఇన్స్పెక్టర్ గంగాధర్, కానిస్టేబుల్స్, రఫీ, శ్రీరాములు పాల్గొన్నారు. మాదవద్రవ్యాల గురించి ఎటువంటి సమాచారం ఎస్సీబీ టోల్ ఫ్రీ నంబర్ 14500కు గాని లేదా ఇన్స్పెక్టర్ నంబర్ 9440902517 తెలియపరచాలని ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ నెంబర్ 9440902517 తెలియపరచాలని ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## గొర్రెల పెంపకంపై రైతులు దృష్టి

### - జిల్లా పశుసంవర్ధకశాఖ జెడి డాక్టర్ ప్రభాకర్



బంగారుపాళ్యం, నవంబర్ 30 ప్రభాతవార్త: రైతులు పాడి పరిశ్రమతో పాటు గొర్రెల పెంపకంపై దృష్టి కేంద్రీకరించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పశుసంవర్ధకశాల ఆవరణలో గొర్రెల పెంపకంపై రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం పాలు ద్వారా రైతులు అధికంగా లాభాలు పొందు తున్నారని తెలిపారు. అలాగే గొర్రెలు, మేకలు పెంపకం చేపడితే మరింత ఆదాయం పొందవచ్చునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పెంపకం కోసం 50 శాతం సబ్సిడీతో రాయితీలు అందిస్తున్నదన్నారు. గొర్రెల పెంపకం సులభతరమైదని, రైతులు కొన్ని మెళకువలు పాటిస్తే అధిక లాభాలు పొందవచ్చునన్నారు. కర్నూలు జిల్లా ప్యాపిలికి చెందిన డాక్టర్ శ్రీనివాసులురెడ్డి గొర్రెల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బంగారు పాళ్యం పశువైద్యశాల ఎడి విజయమోహన్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో గ్రామీణ రోడ్లు ధ్వంసం

### - అందుబాటులో లేని ఆర్అండ్‌బి శాఖ అధికారులు



తడ, నవంబర్ 30 ప్రభాతవార్త తడ మండలంలో ఆర్అండ్‌బి రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్లు దెబ్బతిన్నాయి. సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఇక్కడ పరిశ్రమలు విస్తరించి ఉన్న మాంబట్టు మార్గంతో పాటు అండగుండల, వాటంబేడు తదితర రోడ్లు భారీగా దెబ్బతిన్నాయి. వాహనాలు వెళ్లడానికి వీలు లేకుండా రోడ్లు తయారవడంతో ముఖ్యంగా గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు తిరగడానికి అవకాశం లేకుండాపోయిందని గోడుమన్నారు. గత కొన్నేళ్లుగా ఇక్కడ రెగ్యులర్ ఆర్అండ్‌బి అధికారులు లేక ఇబ్బందులు పడిన పల్లెజనం మరోసారి వారి నిర్లక్ష్యానికి బలయ్యారు. ఇప్పటికైనా దెబ్బతిన్న రోడ్లపై దృష్టిపెట్టి దెబ్బతిన్న చోట మరమ్మతు పనులను చేపట్టాలని కోరుతున్నారు.

## శ్రీకాళహస్తిలో స్వర్ణమ్మ పరవళ్ళు



శ్రీకాళహస్తి, నవంబర్ 30 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పట్టణంలోని పవిత్ర స్వర్ణముఖినదికి జలకళ సంతరించుకుంది. డిసెంబర్ 12వ తేదీన కార్తీక మాసం సందర్భంగా పవిత్ర స్వర్ణముఖినదికి హారతుల కార్యక్రమాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా నదిలో నీరు చేరుతోంది. ఎగువ ప్రాంతాల్లో వర్షం ఎక్కువగా కురవడంతో స్వర్ణమ్మ నదిలో నీరు ప్రవహించడంతో భక్తులు సంబరపడుతున్నారు. ఇక నదీ హారతులకు ఎలాంటి ఇబ్బందులు లేవు. గురువారం నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో డ్యాం వద్ద స్వర్ణముఖినది పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తోంది. దీంతో స్వర్ణముఖి హారతులకు ఇబ్బందులు లేనట్లే. చెంబేడుకాలువకు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. ఇక పలువురు జాలర్లు నీటిలో దిగి చేపలవేటకు సిద్దమయ్యారు. ఇప్పటికే స్వర్ణమ్మహారతులకు సంబందించి ఏర్పాట్లును దేవస్థానం ఆధ్వర్యంలో ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ కెఎస్.రామారావు పర్యవేక్షిస్తున్నారు.

## కాణిపాకంలో వైభవంగా సంకటహార గణపతివ్రతం



కాణిపాకం, నవంబర్ 30 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో గురువారం సంకటహార గణపతి వ్రతంను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతినెలా పౌర్ణమి అనంతరం సంకష్టహర చతుర్థి రోజున ఈవ్రతంను నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు దేవస్థానం ఆస్థాన మండపంలో అర్చకులు ఈ వ్రతాన్ని నిర్వహించారు. ఆలయం నుండి సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవ మూర్తులను మంగళవాయిద్యాల నడుమ ఆస్థాన మండపంకు తీసుకువచ్చి వుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చకులు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు, సాయంత్రం 5 గంటలకు రెండు దఫాలుగా ఈవ్రతాన్ని నిర్వహించుకున్నారు. భక్తులకు దేవస్థానం తరపున తీర్థప్రసాదములను అందజేశారు. పవిత్రమైన సంకటహర చతుర్థి వ్రతం నిర్వహించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలిరావడంతో ఆస్థాన మండపం కిక్కిరిసింది. దీనితో ఆలయ అధికారులు, సిబ్బంది భక్తులకు కావలసిన ఏర్పాట్లు చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, విగ్నేష్, అర్చకులు, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## కమనీయంగా పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవం



వడమాలపేట, నవంబరు 30 ప్రభాతవార్త: స్థానిక భావానీశంకర దేవాలయంలో దశమ వార్షికోత్సవాల్లో చివరి రోజు గురువారం పార్వతీపరమేశ్వరుల కల్యాణం శివనామ స్మరణలతో కల్యాణోత్సవం కమనీయంగాజరిగింది. ఉదయం అగ్నిహోమం నిర్వహించి 108 కలశాలతో పవిత్ర గంగాజలంతో విశేష ద్రవ్యాలతో మహా శివలింగానికి పంచామృత అభిషేకం నిర్వహిం చారు. అనంతరం మహాశివుడిని ప్రత్యేకంగా అలంకరించి మంగళ హారతులు ఇచ్చారు. సాయంత్రం పార్వతీపరమేశ్వరులు ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో నూతన వధువరులుగా అలంకరించారు. అర్చకులు శివ, సాయిల ఆధ్వర్యంలో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల శివనామ స్మరణల నడుమ మాంగళ్య ధారణ చేయించారు. అనంతరం నూతన వధువరులచే తలంబ్రాలు పోయించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు అన్నదానం చేశారు.


**KUPPAM MUNICIPALITY**

***'e' Procurement Tender Notice***

Roc.No: 1924/2023/E1, Dt : 01.12.2023

**Tender Notice No.55 to 73/2023/E1, Dt : 30.11.2023**

1. No.of Works : 19 No's
2. T.S.Amount / E.C.V. Amount : 371.30 Lakhs
3. Bid Document Downloading Start Date : 01.12.2023 at 11.00 A.M
4. Bid Document Downloading End Date : 16.12.2023 at 3.00 P.M
5. Bid Document Submission Closing Date : 16.12.2023 at 3.30 P.M
6. Price Bid Opening Date : 16.12.2023 at 3.31 P.M
7. Name & Address of the Concerned Officer : Commissioner, Kuppam Municipality, Kuppam - 517425. Cell :9849901049.

Further details can be seen @ 'e'procurement market place at https://tender.apeprocurement.gov.in from 01.12.2023 at 11.00 A.M

Sd/- Commissioner, Kuppam Municipality






వార్త

ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు దిన పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

తిరుపతి టౌన్, తిరుపతి ప్రెస్‌క్లబ్, తిరుపతి ఎడ్యుకేషన్, తిరుపతి జిల్లా కలెక్టరెట్, తిరుచానూరు, చిత్తూరు టౌన్, చిత్తూరు జిల్లా కలెక్టరేట్, పలమనేరు, పుంగనూరు, పాలసముద్రం, నాయుడుపేట, ఓజిలి కేంద్రాల్లో పనిచేయుటకు.

మీ పూర్తి బయోడేటాతో...

వారం రోజుల లోపు ఈ క్రింది అడ్రస్సును సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, మూడవ మైలురాయి, రేణిగుంటరోడ్డు, తిరుపతి. సెల్: 9848131880